నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టండి

సమగ్ర నివేదికలు సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రానున్న వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు పూర్తి సమాచారంతో నివేదికలను సోమవారం సాయంత్రం లోపల తయారు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఆర్ డ బ్ల్యూ ఎస్ అధికారులతో ఎంపీడీఓ లు, పిఓఆర్డీలు,సంబంధింత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎంపీడీఒలు, ఈఓ పీఆర్డీ లు ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలతో పాటు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉన్నదని ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ గ్రామానికి సంబంధించి కూడా నీటి సరఫరాలో ఇబ్బందులు ఉండకూడదని ఆ విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నీటి సరఫరాకు సంబంధించి కొన్ని గ్రామాలలో కొంత సమస్యలు ఉన్నాయని సరఫరా చేస్తున్న వ్యవస్థలను గుర్తించి హ్యాబిటేషన్ల వారీగా ఉన్న వనరులను, ఆ వనరుల ద్వారా లభ్యమవుతున్న నీరు, షార్టేజ్ వివరాలు పరిశీలించి నివేదికలు ఇవ్వాలని అన్నారు. ప్రధానంగా పలమనేరు కుప్పం పుంగనూరు ప్రాంతాలలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాలో కొంత ఇబ్బందులు ఉంటున్నాయని

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 29 మార్చి 2024 8పేజీలు

అరెరే.... గీత దాటారు...?!

విశాలాంధ్ర - వెదురుకుప్పం:

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖాతరు చేసారా..ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తుంగలో తొక్కారా అంటే అరెరే..గీత దాటారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఏం జరిగిందంటే...రాష్టంలో వైకాపా ప్రభుత్వం ఏర్పాటయ్యాక గ్రామాల్లో పాలనా సౌలభ్యం కోసం గ్రామ,వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగానే మహిళా సంక్షేమ కార్యదర్శుల నియామకాలు జరిగాయి.వీరు గ్రామ సచివాలయాల పరిధిలో మహిళలకు వచ్చే సమస్యల పై స్పందించి సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయం తో పరిష్కారం చూపే చర్యలు చేపట్టాల్సిన బాధ్యతలు తీసుకున్నారు. ఆ దిశ గా ప్రభుత్వం వారిని మహిళా పోలీసులు గా వాడుకోవాలని నిర్ణయం తీసుకుంది.కొన్ని చోట్ల యూనిఫామ్ కూడా ఇచ్చేసింది.అప్పట్లో అత్యున్నత న్యాయస్థానం లో పిటిషన్ దాఖలు అయ్యింది.



Rc.No.16/C3/MP/2023

Office of the
Director General of Police,
A.P., Mangalagiri.

Date: 21.07.2023.

MEMO

Sub:-AP Police – **Mahila Police** – Certain instructions - Regarding.

* * * * *

Mahila Police is a **functionary** in Village/Ward Secretariat to address the issues pertaining to Safety of Women and Children in convergence with other line departments. They are not meant for maintenance of Law & Order and other regular Police functions like bandobust duties, receptionists etc. Further, needless to mention that their job chart does not involve frequent visits to the jurisdiction police station.

All the unit officers are therefore instructed not to deploy them for the above duties at any cost. Any deviation in this regard will be viewed seriously and the erred officers will be dealt with disciplinary action.

The Range IsG/DIsG are requested to monitor closely and ensure compliance.

Director General of Police

To
All Commissioners of Police and Superintendent of Police of A.P.
IGP Guntur Range and all Range DIsG of Andhra Pradesh.

Copy to the
Addl. Director General of Police, L&O. AP.
PS to DGP, A.P.

- పది పరీక్షల వద్ద జీఎంఎస్కే లు
- డిజిపి తాఖీదుకు తిలోదకాలు
- పట్టించుకోని జిల్లా అధికారులు

2లో

--- ఎన్నికల మార్గదర్శకాలను ---

ఖచ్చితంగా పాటించండి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై అందే ప్రతి అంశం పై చర్యలు చేపట్టడం జరుగుతున్నదని రాజకీయ పార్టీలు ప్రచారానికి నిర్దేశించిన అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలియజేశారు. గురు వారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎం సి సి స్టాండింగ్ కమిటీ సమావేశం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వచ్చే ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

2లో

హత్యలు,శవ రాజకీయాలు జగన్ కే చెల్లు

- మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి

వివరాలు 6 లో

నోడల్ అధికారుల విధులను

అప్రమత్తంగా నిర్వర్తించాలి

వివరాలు 8లో

నాది నాది అనుకున్నది... నాది కాదా....?

విశాలాంధ్ర-తొట్టంబేడు : "నేనొక ప్రజా ప్రతినిధిని. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎవరు సాధించలేని మెజార్టీతో గెలిచాను. ప్రభుత్వం కూడా మాదే. ఇక అడ్డేముంది. ఎన్నికల్లో పనిచేసిన వారందరినీ పక్కన పెట్టేశాను. చోటా మోటా వారిని వెంట పెట్టుకున్నాను. ఏమి చేయాలో... ఏమి చేయకూడదో అన్నీ చేశాను. నియోజకవర్గంలో అభివృద్ధి మాట దేవుడెరుగు. ముందు సొంత అభివృద్ధి చూసుకోవాలి కదా..? నేను కూడా అదే చేశాను. నా వెంట ఉన్నవారికి దోచి పెట్టాను. సెటిల్మెంట్లు, భూ దందాలు... భూ వివాదాల్లో కాలు, వేలు అన్నీ పెట్టాను. పరిశ్రమల వారిని సామ, భేద, దాన దండోపాయాలతో దారికి తెచ్చుకున్నాను. నెల నెలా వసూళ్లు ప్రారంభించాను. జగనన్న కాలనీల్లో ఎకరానికి 7.50 లక్షలు మాత్రమే తీసుకున్నాను. మిగిలింది భూ యజమానులకు పోనీలే అని ఇచ్చేశాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజం చేయించాను. ప్రతిపక్షాల వారు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నాను. నామినేషన్లు వేసిన వారిని బెదిరించాను. కుదరని వారిని దారికి తెచ్చుకున్నాను. మరికొందరికి ముట్ట చెప్పాను. ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టించాను. కేసులు పెరిగిన తర్వాత రౌడీషీట్లు ఓపెన్ చేయించాను. తిరిగి చూసేటప్పటికి ఎన్నికలు వచ్చేశాయి. ఎన్నికల్లో పనిచేయడానికి మనుషులు కనిపించలేదు. ఒక్కొక్కరిని బుజ్జగిస్తున్నాను. బెదిరింపులు కూడా చేస్తున్నాను. తాయిలాలు ఇస్తామని... పదవులు ఇస్తామని... వర్కులు ఇస్తానని.. ఏమి అడిగినా చేస్తానని హామీలిస్తున్నాను. అయినా ఎవరూ నమ్మడం లేదు. ప్రచారానికి రావడం లేదు. పదవులు తీసుకున్న వారైనా పనిచేస్తున్నారా అంటే అదీ లేదు. వారికంత సామర్థ్యం లేదని తెలుసు. తెలిసే పదవులు ఇచ్చాను.

2లో

ఓటు హక్కును వినియోగించుకుని

ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

2లో

నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి) గుర్తించడం జరిగిందని అయితే ఆ ఇబ్బందులను అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి కూడా ఈ నివేదికలో పొందుపరచాలని అన్నారు. ట్రాన్స్పోర్టేషన్ అనుమతించబడదని పక్కన ఉన్న బోర్లను అవసరమైతే తాత్కాలికంగా తీసుకొని నీటిని సరఫరా చేసే విధంగా చూడాలని అన్నారు. ఇటీవల కాలంలో నాడు నేడు కార్యక్రమాలు పూర్తి చేసుకున్న పాఠశాలలు కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో కూడా బోర్లు ఉన్నాయని అవసరమైతే వాటిని కూడా ఉపయోగించు కునేలా ప్రణాళికలో రూపొందించాలని అన్నారు. పబ్లిక్ వనరుల కు సంబంధించి మొదట ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి పరిశీలించాలని అన్నారు. బోర్ మెకానిక్ లు లేని మండలాలలో వెంటనే నియమించుకోవాలని, మండలంలో 250 కి పైగా బోర్లు ఉండి ఉంటే మరో మెకానిక్ ను నియమించుకోవాలని అన్నారు. ఏవైనా మెటీరియల్స్ అవసరం అయితే వాటిని గుర్తించి నివేదిక ఇవ్వాలని అన్నారు. ఇరిగేషన్ చెరువులలో ని నీటిని పశువులకు ఉపయోగి ంచు కోవచ్చునని అన్నారు. ఈ నివేదికలు తాసిల్దార్, ఎంపీడీవోలు, లేదా ఈవోపీఆర్డీలు, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఏ ఈ ఎస్ పి డి సి ఎల్ సభ్యులుగా నివేదిక ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పై సభ్యులు వోల్టా యాక్ట్ అమలు అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

గీత దాటారు...?!

(మొదటి పేజీ తరువాయి) ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారి డిజిపి కార్యాలయం నుంచి ఆయా జిల్లా అధికారులకు తాకీదు లు జారీచేసింది. గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేసే మహిళా సంక్షేమ కార్యదర్శులు మహిళా పోలీసు విధులు నిర్వహించ కూడదని,పోలీసు స్టేషన్ లో లా అండ్ ఆర్డర్,బందోబస్తు, రిసెప్షన్ వంటి విధుల కు దూరంగా ఉండాలని ఆర్ ఎన్ఓ16/సి3/ఎంపీ 2023 గా తాఖీదులు జారీ అయ్యాయి. ఇందులోభాగంగా గ్రామీణ మహిళా సంరక్షణా కార్యదర్శులు మహిళ లకు రక్షణ ,శిశు సంక్షేమం వంటి బాధ్యతలు అప్పగించాలని ఆ దిశగా విధులు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. జరుగుతోందిలా.......చిత్తూరు జిల్లాలో మొత్తం సుమారు 436మంది గ్రామీణ మహిళా సంరక్షణ కార్యదర్శులు గా విధులు నిర్వహిస్తున్నారు.కాగా ఈనెల 18 వ తేదీ నుంచి 28 వతేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరిగాయి.ఈ నేపథ్యంలో పరీక్షల కేంద్రాల వద్ద మహిళా సంరక్షణ కార్యదర్శులు ఉన్నతాధికారుల ఆదేశాలు ఉల్లంఘించి జిల్లా లో పలు చోట్ల పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించారు.ఈ నిర్వహణ ఆయా గ్రామ సచివాలయాల్లో మూమెంట్ రిజిస్టర్ లలో కూడా నమోదు కాబడి ఉంది. కొన్ని చోట్ల సచివాలయ పర్యవేక్షణ అధికారులు డీడీఓ లు మౌఖిక ఆదేశాలు మేరకే తాము పరీక్షా కేంద్రాలకు విధులకు వెళ్ళామని జీ ఎం ఎస్ కే లు చెబుతున్నారు.కొన్ని మండలాల్లో ఎంపీడివోలు మాట్లాడుతూ పక్క మండలాల్లో విధులకు పంపారని పోలీసు సిబ్బంది కొరత ఉందని స్థానిక పోలీసులు అభ్యర్థన మేరకు పంపడం జరిగిందని నిజానికి జీ ఎం ఎస్ కే లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపడం సరికాదని వివరించారు.ఇదే విషయమై అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాలు తో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన విషయమై ఉన్నతాధికార యంత్రాంగం విచారణ చేసి తగుచర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఖచ్చితంగా పాటించండి

(మొదటి పేజీ తరువాయి) కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు ఆయా రాజకీయ పార్టీలు ప్రచార సందర్భంలో ముందస్తు అనుమతి తప్పనిసరి అని, అయితే ఇందుకు 48 గంటలు ముందుగా సువిధ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని తెలిపారు.విభిన్న ప్రతిభావంతులకు, 85 సంవత్సరాలు పైబడ్డ వారికి హెూం ఓటింగ్ విధానంపై కసరత్తు చేయడం జరుగు తున్నదని, హెూమ్ ఓటింగ్ విధానం అమలు విధానంను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.అదేవిధంగా రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలతో అనుమతులను ఎంసీఎంసీ ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోని టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు వాయిస్ మెసేజ్ లు ప్రచారానికి అనుమతి తప్పనిసరి అన్నారు. డీజే ప్రచార వాహనాల ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్కువ శబ్దంతో ప్రచారాలు నిర్వహించుకోవాలని సూచించారు.వివిధ రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారానికి సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవాలనే నిబంధనను పునః సమీక్షించాలని,ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా.... ఈ అంశాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. మీటింగ్ లు, ర్యాలీల నిర్వహణ కు తప్పనిసరిగా అనుమతి తీసు కుంటు న్నామని, కరపత్రాల పంపిణీకి సంబంధించి కూడా ముందస్తు గానే అనుమతి తీసుకొని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ట్రేడ్ యూనియన్ వద్ద జెండాలను తొలగిస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని రాగా ఈ అంశం ను పరిశీలిస్తామని తెలిపారు.జిల్లాలోని ఏడు నియోజక వర్గాల పరిధిలోగల కమాండ్ కంట్రోల్ రూమ్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని కోరగా కమాండ్ కంట్రోల్ రూమ్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి డిఆర్ఓ కు సూచించారు. రాజీనామా చేసిన వాలంటీర్లు వారికి కేటాయించిన మొబైల్స్, సిమ్ కార్డు వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని తెలుపగా.. జిల్లా ఎన్నికల అధికారి స్పందిస్తూ..రాజీనామా పత్రాన్ని ఆమోదించిన తర్వాతనే వాలంటీర్ల తొలగించినట్లు అవుతుందని, మొబైల్, సిమ్ కార్డులను తీసుకొనే విధంగా ఆదేశాలు ఇస్తామని వివరించారు..ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గ ఆర్ ఓ పి .శ్రీనివాసులు, డిఆర్ఓ బి పుల్లయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులైన బిజెపి అట్లూరి శ్రీనివాస్, సిపిఐ -ఎం గంగరాజు, కాంగ్రెస్ పార్టీ- భాస్కర్, టిడిపి-సురేంద్ర కుమార్, వైఎస్ఆర్ సి పి - ఉదయ్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి

విశాలాంధ్ర -చంద్రగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా తప్పక నమోదు చేసుకొని, ప్రతి ఓటరు లోక్ సభ, శాసన సభ ఎన్నికలు 2024 నందు పోలింగ్ రోజున మే 13 న తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ అన్నారు. గురువారం సాయంత్రం 166-చంద్రగిరి శాసనసభ నియోజక వర్గంలోని చంద్రగిరి పట్టణంలోని ప్రత్యంగిరా అమ్మవారి ఆలయం నుండి చంద్రగిరి కోట వరకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ నందు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత చంద్రగిరి ఈఆర్ఓ నిషాంత్ రెడ్డి నియోజక వర్గ తాసిల్దార్లు, ఎంపిడిఓ లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బిఎల్వో లు, పంచాయితీ సెక్రటరీలు తదితర అధికారులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నందు పాల్గొని ఎన్నికల పర్వం... దేశ గర్వం అని, ఐ ఓట్ ఫర్ ష్యూర్, ఓటు హక్కును వినియోగించుకుందాం... ప్రజా స్వామ్యాన్ని గెలిపిద్దాం అని పలు నినాదాలు చేస్తూ, అందరితో పలికిస్తూ ఉత్తేజపరి చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటరుగా తప్పక నమోదు చేసుకావాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ మే 13 న జరిగే ఎన్నికల పోలింగ్ తేదీన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఆర్ఓ లు, బిఎల్వో, సెక్టరల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అలాగే సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని ఓటర్లను వారి ఓటు హక్కును వినియోగించుకునేల చైతన్య పరచాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ 612 ఏర్పాటు చేసి క్యాంపస్ అంబాసడర్ లను ఏర్పాటు చేసి యువతను మోటివెట్ చేసి అర్హత కల వారిని ఓటరుగా నమోదు చేయించి వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల పండుగలో మే13 న ప్రతి ఒక ఓటరు పాల్గొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. తిరుపతి కొత్త జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు 2024 అని ఇందులో ఓటర్ టర్న్ ఔట్ పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ ఎన్నికల్లో 75 శాతం పైన పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని నిష్పాక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చంద్రగిరి కోటలో ఏర్పాటు చేసిన ఫోటో బూత్ ను కలెక్టర్ ప్రారంభించి ఫోటో దిగారు. అలాగే చంద్రగిరి కోటను సందర్శించారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తాసిల్దార్లూ, ఎంపిడిఓ లు, బిఎల్వో లు, రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నాది నాది అనుకున్నది... నాది కాదా....?

(మొదటి పేజీ తరువాయి) అవసరానికి ఎవరూ ఉపయోగపడటం లేదు. కాదనుకున్న వారిని కావాలనుకుంటున్నాను. తెగిన సంబంధాలను ముడి వేయాలని అనుకుంటున్నాను. పాత తప్పులు క్షమించాలని వేడుకుంటున్నాను. కాళ్ళ వేళ్ళ పడుతున్నాను. అయినా ఎవరూ కనికరించడం లేదు. నేను నా కుటుంబమే పెత్తనం చేయాలని అనుకున్నాను. అయితే ఎన్నికల్లో కుటుంబం మాత్రమే సరిపోదని తెలుసుకున్నాను. తెలుసుకునేటప్పటికి తెల్లారిపోయేలా ఉంది. అందరూ సహాయ నిరాకరణ చేస్తున్నారు. కొందరు ప్రతిపక్షంలోకి దూకేశారు. మరికొందరు కూడా సిద్ధంగా ఉన్నారు. వెంట ఉన్నవారైనా నమ్మకంగా పనిచేస్తారనే నమ్మకం లేదు. ఎందుకిలా అయిందని పడుకొని ఆలోచిస్తూ ఉంటే ఘంటసాల పాడిన 'నాది నాది అనుకున్నది నీది కాదురా నేడు రాయను కున్నది ఒక నాటికి రత్న మౌనురా' అనే పాట వినిపించింది. చేతులు కాలాయి ఆకులు పట్టుకోవాలని చూస్తున్నాను. అయితే దరిదాపుల్లో పచ్చి ఆకులే కాకుండా ఎండా ఆకులు కూడా కనిపించడం లేదు. నాది నాది అనుకున్నది నాది కాకుండా పోతోంది.

ముడిపల్లిలో పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో

మేం సిద్ధం మా బూత్ సిద్ధం

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా సోదరులు వై రాంప్ర సాద్ రెడ్డి నగరి రూరల్ మండలం ముడిపల్లి పంచాయతీలో వైసీపీ నాయకులు కార్యకర్తలతో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముడిపాల్లి దళిత వాడ, ముడిపల్లి ఇండ్లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు మనమందరం సంక్షేమ పాలనకే జై కొడదాం రండి" అని నినాదంతో ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నగరిలో రోజమ్మను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు రాష్ట్ర మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది మహిళలు మంగళహారతులు పట్టారు యువత జగనన్న కు రోజమ్మ కు జేజేలు పలికి బ్రహ్మరథం పట్టారు ఎన్నికల ప్రచారంలో ప్రజాప్రతినిధులు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ రెవెన్యూ అధికారుల సమావేశం

విశాలాంధ్ర - చిట్టమూరు : మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో మరియు తాసిల్దార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యద ర్శుల కు వీఆర్వోలకు సూపర్వైజర్ ఫ్లయింగ్ స్కాట్ సెక్టార్ అధికారులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో రోజులన్నీ హెూం ఓటింగ్ ఉంటుందని మరియు హెూర్డ్ వాటర్స్ నీ గుర్తించమని కొత్త ఓటర్లను గుర్తించి త్వరగా ఓటర్ లిస్ట్ పూర్తి చేయాలని అబ్జర్వర్స్ త్వరలో రాబోతున్నారని పోలింగ్ కేంద్రంలో వసతులు ఏర్పాటు చేయాలని గ్రామాలలో ర్యాలీ ప్రచారములు చేసే వారిని సువిధ యాప్ ద్వారా అప్లై చేసుకునే విధంగా చూసుకోవాలని సమాచార మును ఎన్సిసి టీమ్ కి తెలియజేయాలని పొలిటికల్ వారు సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తారని అందుకు అధికారులకు దగ్గరుండాలని వేసవికాలం అయినందున చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అందరూ సక్రమంగా పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అండ్ పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

నాపై చేసిన ఆరోపణలకు సత్య ప్రమాణానికి సిద్ధం

ప్రజాగళం లో చంద్రబాబు చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే కౌంటర్

విశాలాంధ్ర - పలమనేరు : ఆలయం భూములు కొట్టేశానని,నువ్వు కమిషన్ తీసుకోలేదని లేదా నేను తీసుకున్నానని ధైర్యం ఉంటే వచ్చి శివాలయంలో ప్రమాణం చేయాలని అమర్నాథ్ రెడ్డి కి సవాల్ విసిరారు.నిన్నటి రోజు పలమనేరు లో చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డి పైన స్థానికంగా ఎమ్మెల్యే వెంకటేగౌడ పైన మాట్లాడిన మాటలకు వెంకటేగౌడ పలమనేరులోని తన కార్యాలయం నందు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రస్తుత మాజీలైన చంద్రబాబు, అమరనాథ్ రెడ్డి ఇంకా ఎప్పుడు పర్మినెంట్గా మాజీ లే గానే మిగిలిపోతారన్నారు.పట్టణంలోని శివాలయం కు సంబంధించిన ఐదు ఎకరాల భూమిని నేను ఆక్రమించానని చెప్పడంలో ఏమాత్రం వాస్తవం లేదని దీనిపై రేపు ఉదయం 10 గంటలకు శివాలయం లోనే నేను ప్రమాణం చేయడానికి సిద్ధం అని సవాల్ విసిరారు. అలాగే నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఏదైనా పని చేయాలంటే నాకు 15% నేను కమిషన్ తీసుకుంటాను అని చంద్ర బాబు చెప్పడం జరిగిందన్నారు.అయ్యా చంద్రబాబు నాయుడు నీకు ఈ తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి కొంచమైనా బుద్ధి జ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. నేను 15% కమిషన్ తీసుకుంటానని చెప్తున్నావే నువ్వు పొగుడుతున్నావే అమర్నాథ్ రెడ్డే నా దగ్గర 10% కమిషన్ తీసుకున్నాడు నేను ఈ ఐదేళ్లలో ఏ ఒక్కరి దగ్గర కూడా 15% కమిషన్ గాని ఒక పర్సెంట్ కమిషన్ గాని తీసుకోలేదని ప్రమాణం చేస్తా నా దగ్గర కమిషన్ తీసుకోలేదని మీ అమర్నాథ్ రెడ్డిని ప్రమాణం చేసే ధైర్యం ఉంటే రేపు శివాలయానికి రమ్మను నేను వస్తా అని సవాల్ విసిరారు.వెంకటేగౌడ దుర్మార్గుడు అవినీతి పరుడు ఆయనకు మందు అమర్నాథరెడ్డి అంటావా కరోనా టైంలో ఎక్కడికి అయ్యా పోయింది ఈ మందు నువ్వేమో హైదరాబాద్లో దాక్కున్నావ్ ఈ మాజీ మంత్రి నేమో బెంగళూరుకు పారిపోయాడు ఈ సర్వరోగ నివారినికే ఏం వ్యాధి వచ్చిందో ఆయనకే అంత పట్టట్లేదు అని వ్యాఖ్యానించారు. మిస్బా మరణం చాలా బాధాక రమని వాళ్ళ కుటుంబానికి అండగా నిలిచామని వైసీపి పై ఆరోపించడం భావ్యం కాదన్నారు. క్వారీలు,భూములు కబ్జా చేశానని చెప్పటం అవస్తామన్నారు. పలమనేరు చరిత్రలోనే మునుపెన్నెడు లేని విధంగా లాంగ్ బజార్, పెద్ద పెద్ద మైదానాలు వదిలేసి ఇరుకు సందు అయినా జవిలి వీధిలో మీటింగ్ పెడతావా మాజీ ముఖ్యమంత్రి స్థాయి,ఒక మాజీ మంత్రి స్థాయి లో ఉండి ఒక ఇరుకు సందులో ప్రజా గలం పేరుతో మీటింగ్ పెట్టడం మీకు సిగ్గు లేదా అని మళ్లీ మా ముఖ్యమంత్రి ని విమర్శిస్తావా అని ప్రశ్నించారు .నువ్వు పరదాలు తీసేసి బయటకు రా అంటావా ఏ కడప జిల్లాలో నిన్నటి రోజు చూసావా జన సముద్రాన్ని అదయ్య జగన్మోహన్ రెడ్డి అంటే నువ్వు ఎన్ని కథలు కహానీలు బురడీ మాటలు అబద్ధాలు చెప్పిన మరల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం అని మళ్లీ పలమనేరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ప్రజాబలంతో నేను ఎగరేయడం ఖాయమన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,నాయకులు మండి సుధా, మురళి కృష్ణ, ప్రహ్లాద, రహీం భాష, కోదండ రామయ్య, క్యాడీస్ రాజేష్,రమేష్ రెడ్డి, ఫయాజ్, ముజ్జు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగ జాతరను ప్రశాంతంగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలో నగిరి ప్యాలస్ నందు వెలిసి ఉండు సుగుటూరు గంగమ్మ జాతర ఏప్రిల్ 2 మరియు మూడో తేదీల్లో ప్రతిఏటా అంగరంగ వైభవంగా జరిగే జాతర ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మున్సిపల్ అధికారులతో పోలీస్ అధికారులతో ఫైర్ ఆఫీసర్స్ ఆరోగ్యశాఖ అధికారులతో గురువారం రోజున మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరం నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే లాగానే ఈ సంవత్సరం కూడా సుగుటూరు గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామన్నారు ఈ నిర్వహణలో భాగంగా ఆలయం ఎదుట చుట్టుపక్కల ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సూచించడం జరిగింది లక్షలాదిమంది భక్తులు రానున్నడంతో ఎక్కడ చూసిన పట్టణ పరిధిలో చెత్తాచెదారం ఎక్కువగా ఉండడం జరుగుతుందని వాటిని అప్పటికప్పుడే పారిశుద్ధ కార్మికులు తరలించాలని సూచించారు అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ఉండడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అలాగే ఆరోగ్య శాఖ అధికారులు ఇటువంటి ఆరోగ్య సమస్యలు ఎదురైన అప్పటికప్పుడే చికిత్స నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు అగ్ని మాపక సిబ్బంది ఎక్కడ ఫైరు జరిగిన తక్షణమే ఉపశమనం చేసే విధంగా ఫైర్ అధికారులు పనిచేయాలని సూచిస్తున్నానన్నారు ముఖ్యంగా పట్టణంలోకి వచ్చే వాహనాలు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు తలెత్తకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు జాతరకు వచ్చే భక్తులందరికీ అమ్మవారి దర్శనం కలిగే విధంగా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు పై చెప్పిన అన్ని విషయాలపై ఆ శాఖకు చెందిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాఘవరెడ్డి ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుండి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని డ్రైవర్స్ కాలనీలో వైకాపా నుంచి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో గురువారం చేరాయి. గంగవరం పంచాయతీ వైకాపా లో క్రియాశీలకంగా పనిచేసిన స్వాతి మరియు కిరణ్‌ల ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టీడీపీలో చేరగా వారికి మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ప్రసంగించారు. పార్టీలో చేరిన వారిలో కిరణ్, స్వాతి లతోపాటు యశ్వంత్, రమేష్, భారతి, పలని ,ఆనంద్, ప్రియా, సుబ్రహ్మణ్యం,నాగరాజు, నయాజ్, హయత్ , హుస్సేన్, బాలు, రాజు, ,షౌకత్, బాలాజీ ,సంతోష్, ఫైరోజ్ మరియు నడింపల్లికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బాబు, మనార్‌నాయనపల్లెకు చెందిన యుగంధర్, చిన్నూరుకుచెందినరామచంద్రతదితరులున్నారు.

6 ఎర్రచందనం దుంగలతో స్మగ్లర్ అరెస్ట్

- లగేజీ వాహనం, మోటారు సైకిల్ స్వాధీనం

విశాలాంధ్ర- తిరుపతి: మంగళం పరిధిలోని తిమ్మినాయుడు పాలెం సమీపంలో 6ఎర్ర చందనం దుంగలు, లోడ్ చేస్తున్న దోస్త్ లగేజీ వాహనం, మోటారు సైకిల్ లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్ ను అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆదేశాలు మేరకు డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలోని ఆర్ఐ (రిజర్వు) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ ఎస్ఐ సురేష్‌బాబు టీమ్ బుధవారం మంగళం, భూపాల్ కాలనీల మీదుగా తిమ్మినాయుడుపాలెం అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. గురువారం ఉదయం బయోట్రిమ్ వద్ద లగేజీ వాహనంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వాహనాన్ని చుట్టుముట్టగా, ఆ వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతన్ని చిత్తూరు రూరల్ తుమ్మందపాలెం కు చెందిన పవన్ (23)గా గుర్తించారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు ఈ దుంగలను తమిళనాడు లోని తిరుత్తని మీదుగా కర్నాటక లోని హెూస్కోట కు తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. దుంగలు, వాహనాలు స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిధున్ రెడ్డిలను మరలా గెలిపించుకుందాం

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం : మున్సిపల్ చైర్మన్ హలీం భాష

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బ్రాహ్మణ వీధి ఏవి రావు హైస్కూల్ వీధి రహమత్ నగర్ ఏటిగడ్డ పాల్యం తదితర ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఆధ్వర్యంలో జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం పట్టణ వైసీపీ ఇన్చార్జ్ కృష్ణమూర్తి పార్టీ నాయకులు కౌన్సిలర్లతో కలిసి గురువారం రోజున జోరుగా వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఆ ప్రాంతాల్లో ప్రజలు వైసిపి నేతలకు బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు స్వచ్ఛందంగా ప్రజలు ప్రచారంలో పాల్గొని వైసీపీ గెలుపు కోసం పనిచేస్తామని విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది నాయకులు ఇంటింటా తిరుగుతూ వచ్చే 2024 ఎన్నికల్లో పుంగనూరు శాసనసభ్యులుగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజంపేట ఎంపీగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా కోరడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతు వార్డుల్లో ఉన్న ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు గతంలో తాగునీరుగా ఇబ్బందిగా ఉండేదని అప్పటికప్పుడు రాష్ట్ర మంచూరియలు చదువుతూ కొత్త బోర్లు ఏర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా అందరికీ త్రాగునీరు అందించడం జరిగిందన్నారు విద్యుత్తు దీపాలు గాని పురుగునీటి కాలువలు గాని ఎప్పటికప్పుడు పారిశుద్ధ ప్రత్యేక పనులు చేపట్టడం జరిగిందన్నారు వార్డులలో అవసరమైన సమస్యల పరిష్కారం కోసం వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్లు సచివాలయ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించామన్నారు విద్యుత్ ఆదా చేయడంలో భాగంగా పుంగమ్మ చెరువు కట్టపై విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు దీనివలన మున్సిపల్ పరిధిలో ఖర్చు అయ్యే విద్యుత్ నిధులు ఆదా కావడంతో మున్సిపల్టిని మరింత అభివృద్ధి చేసుకోవచ్చున్నారు ఎన్నో ఏండ్లుగా రాగానిపల్లె రోడ్డులో ఇండ్లపైనే విద్యుత్ తీగులుంటే వాటిని కూడా మంత్రి చెరువుతో తొలగించి ప్రజా శ్రేయస్ కోసం పాటుపడడం జరిగిందన్నారు ప్రజలకు సంక్షేమము అభివృద్ధి అందిస్తున్న వైఎస్సార్ పార్టీని రాబోయే 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల మైనార్టీ కోఆర్డినేటర్ పక్రుద్దీన్ షరీఫ్ వక్ బోర్డు జిల్లాచైర్మన్ ఎండి అమ్ము మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర కౌన్సిలర్ పూల త్యాగరాజు కాళిదాసు జై కుమార్ యాదవ్ నాయకులుఎస్విటి కిషోర్ మహబూబ్ బాషా రమణ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు ,ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆర్డీవో చంద్ర ముని పర్యవేక్షణ లో ఆర్డీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అధికారులు ,విద్యార్థులు అందరు కలిసి ర్యాలీ చేశారు,బస్టాండ్ సెంటర్లో మానవహారంగా నిలబడి ఓటు హక్కును వినియోగించుకుంటాం అంటూ ప్రతిజ్ఞ చేసి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు,ఓటు వేయడం మన హక్కే కాదు మన బాధ్యత కూడా ,ఓటు వేయడం అంటే దేశ భక్తిని కలిగి ఉండటం, ఓటరు తీర్పు తెస్తుంది మార్పు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ ని సాగించారు,ఈ ర్యాలీ లో తాసిల్దార్ గోపాల కృష్ణ,మునిసిపల్ కమిషనర్ చెల్లు గంగాప్రసాద్ , ఎస్సై కోట రహీమ్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

చంద్రగిరిలో వైసీపీకి వరుసగా షాక్'లు

ఎమ్మెల్యే ఆధిపత్య,నియంతృత్వ ధోరణితో విసిగిపోయాం

పులివర్తి నానితోనే చంద్రగిరికి బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు..తిరుపతి రూరల్ మండలం,కుంట్రపాకం పంచాయితీకి చెందిన వైసీపీ నేతలు చెంచు రెడ్డి,ఈతమాకుల మునికృష్ణ యాదవ్, విశ్వనాథ రెడ్డి,వి .సుబ్రహ్మణ్యం,శంకరయ్య, జయచంద్ర, చెంగయ్య, ముని కృష్ణయ్య, దేసయ్య, కాట య్య మునస్వామి,నాదముని,బాబు, వెంకటరా మయ్య, వెంకట స్వామి, నవీన్,నందు,అఖిల్,రవి,కుమార్, ముని చంద్ర,అనిల్,తేజ, వెంకట ముని, గోవర్ధన్,శంకర్ శేఖర్‌లు గురువారం పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరితో పాటు 40 కుటుంబాలు వారు సైకిల్ పంచన చేరారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధిపత్య, నియం తృత్వ ధోరణితో విసిగిపోయామని కొత్తగా పార్టీలో చేరిన నేతలు అన్నారు. 2019లో ఓటమి పాలైనా తన కుటుంబ సభ్యులతో కలిసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పులివర్తి నానితోనే చంద్రగిరి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

జగన్ విముక్త రాష్ట్రమే ధ్యేయంగా పనిచేద్దాం

- టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసారం రమేష్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగన్ విముక్త రాష్ట్రం ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసారం రమేష్ పిలుపునిచ్చారు. సార్వత్రిక రానున్న ఎన్ని కల్లో టీడీపీ - బీజేపీ-జనసేన కూటమి విజయమే లక్ష్యంగా అందరు సమష్టిగా పనిచేయాలన్నారు. కేంద్రం లో ఎన్డీఏ ప్రభు త్వం, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఏకమై కూటిమికి మద్దతుగా నిలవా లన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందన్నారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అధఃపాతాళానికి వెళుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు 45 రోజులు కష్టపడితే సైకో జగన్ తరిమికొట్టేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు క్లస్టర్ పరిధిలోని బూత్ లెవల్ కమిటీలు విశేషంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరినీ పోలింగ్ బూత్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించే విధంగా పనిచేయా లన్నారు. వైసీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి అనేది ఎక్కడ కనిపించలేదు అని. ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలో అవినీతి అరాచకాలకు భూ కబ్జాలకు నిల యంగా మారిందని శ్రీకాళహస్తి ఆలయ అభివృద్ధి పనుల పేరుతో ముక్కంటి హుండీ ఆదాయాన్ని హారతి కర్పూరంలా కరిగించేశారని అన్నారు. బొజ్జల కుటుంబం అంటే అభివృద్ధి సంక్షేమం అని శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితోనే సాధ్యమని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి 50 వేల పై చిలుక ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ముక్కంటి ఆలయానికి బీరువా వితరణ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి గురువారం శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హరీష్ ఎంటర్ప్రైజెస్ అధినేత మండల చంద్రమౌళి కుమారుడు మండల హరీష్ పేరున బీరువా వితరణ చేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు ఈ బీరువా స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు కంఠా ఉదయ్‌కుమార్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సేతురామిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – నాయుడుపేట : ఇటీవల మృతి చెందిన వైసిపి నాయకులు పాపారెడ్డి సేతు రామిరెడ్డికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాళులర్పించారు. గురువారం నాయుడుపేట మండలంలోని వేమగుంటపాలెంలో జరిగిన పాపారెడ్డి సేతురామిరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య సేతురామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేతురామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే సంజీవయ్య ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి,రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు జలదంకి మదన్‌మోహన్‌రెడ్డి, పాపారెడ్డి సురేష్‌రెడ్డి. పాపారెడ్డి రమేష్ రెడ్డి, జలదంకి రాజగోపాల్ రెడ్డి, పాపారెడ్డిబాబు రెడ్డి,వంశీ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా న్యాయవాద సేవ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు నందు సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షులుగా ఎస్. శ్రీరాములయాదవ్ ఏకగ్రీవం, కార్యదర్శిగా జి. క్రాంతి కుమార్ గెలుపు, ఉపాధ్యక్షులుగా పివిఎన్ఆర్. ప్రసాద్ గెలుపు, కోశాధికారిగా ఎల్. గణపతి ఏకగ్రీవం, జాయింట్ సెక్రటరీగా సిహెచ్. మురళి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. న్యాయమూర్తి ఎస్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడించారు. అనంతరం నూతన కమిటీని న్యాయవాదులు అభినందించారు. ఎన్నికల అధికారిగా బద్దిపూడి మల్లికార్జున్రెడ్డి నిర్వహించారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – పుంగనూరు: మండలంలోని స్వయం సహాయక సంఘాల ఏపిఎం రవికుమార్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు మండలంలోని గ్రామాల్లో ఓటరు అవగాహన దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా మణులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలని కోరడం జరిగింది అదేవిధంగా 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీసీలు సంఘమిత్రాలు కథలు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న సమ్మె కాలపు జీతాలు మంజూరు చేయాలి

అంగన్వాడి స్కూళ్లకు ఒంటిపూటకు అవకాశం కల్పించాలి

- ఏఐటియుసి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: నగరి ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియూసీ అనుబంధ సంఘం సమావేశం ఆ ప్రాజెక్టు నాయకులు శాంతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్స్ లో పెండింగ్‌లో ఉన్న సమ్మె కాలపు జీతాలు వెంటనే ఇప్పించాలని, ఎండలో తీవ్రంగా ఉన్నందున అంగన్వాడి స్కూల్ కీ ఒంటి పూట బదులు నిర్వహించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలు గదుల్లో ఉండటానికి ఇబ్బందులు పడుతూ ఉన్నందున ప్రభుత్వము ఒంటి పూట స్కూలుకు అవకాశం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఎండలు ఎక్కువ ఉన్నందు వలన టీహెచ్ఆర్ టి హెచ్ ఆర్ ఇచ్చి మే నెలలో పూర్తి సెలవులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు నగరి ప్రాజెక్ట్ లో ఉన్నటువంటి హాయాలకు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వ జీవో ప్రకారం ప్రమోషన్లు ఇప్పించాలి, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామలన్నింటిని పూర్తిస్థాయిలో అమలు పరవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్) ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నగిరి అంగన్వాడి ప్రాజెక్టు గా మునెమ్మ ప్రాజెక్ట్ ఆదేశాలుగా విజయ కోశాధికారిగా శాంతి నాయకులుగా కస్తూరి రమణమ్మ బుజ్జి అనిత నీరజ రాణమ్మ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4 నుండి 8వ తేదీ వరకు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతి ఉత్సవాలు

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 521వ వర్ధంతి ఉత్సవాలు ఏప్రిల్ 4 నుండి 8వ తేదీ వరకు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 6 గంటలకు తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా జరుగనుంది. ఏప్రిల్ 5న తిరుమలలో సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనంలో సప్త గిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహిస్తారు.ఏప్రిల్ 5 నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం వేళ ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఏపీ ఆర్ సెట్ 2023-24 దరఖాస్తు గడువు పొడిగింపు

- రూ.2 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 3వ తేదీ వరకూ అవకాశం

- కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వెల్లడి

విశాలాంధ్ర- తిరుపతి : ఏపీ ఆర్ సెట్ 2023-24 దరఖాస్తు గడువును పొడిగించారు. రూ. 2 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 3 వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తున్నట్టు ఏపీ ఆర్ సెట్ 2023- 24 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాద రాజు తెలిపారు. రూ 5 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 6 వ తేదీ వరకూ దరఖాస్తుకు గడువు ఉందన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకూ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమ చంద్రారెడ్డి సూచన మేరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ దేవప్రసాద రాజు కోరారు.

జగనన్న కోసం మేము సిద్ధం

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరో సారి అధిష్టింపచేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన నారాయణవనం1 సచివాలయ పరిధిలో గురువారం ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ సీని యర్ నాయకులు అన్నాదొరై ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగించడానికి సీఎంగా జగనన్నే రావాలని ప్రజలు గట్టిగా కోరుతు కుంటున్నారని అన్నారు. అధికారం కోసం అందరితో జట్టుకట్టే పార్టీలు తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికే పాటుపడుతారే తప్ప ప్రజలకు చేసేది ఏమి ఉండదని వారు అన్నారు. నారాయణవనం%--%1 సచివాలయ పరిధిలో అధిక సంఖ్యలో మరమ్మగ్గ కార్మికులకు యూనిట్‌కు ఒక్క రూపాయిని జగనన్న ప్రభుత్వం తగ్గించడంతో రెండు మగ్గాలున్న కార్మికులకు నెలకు వెయ్యి రూపాయ మేరకు విద్యుత్ బిల్లు తగ్గిందని అన్నారు. అర్హత ఉన్న కార్మికులందరికీ నేతన్న నేస్తాన్ని, వైఎస్సార్ పిన్షన్ కానుకను షరతులకు తావు లేకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. కష్టంలో ఉన్న మరమ్మగ్గ కార్మికుల మేలు కోరిన జగన్నకు అండగా ఉంటూ రాబోవు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ దివాకర్ రెడ్డి అన్నదొరై పళణి సొరకాయలు డిల్లీబాబు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో చేరిన 3వ వార్డు వైసిపి కౌన్సిలర్

విశాలాంధ్ర – వెంకటగిరి: వెంకటగిరి పట్టణం మూడవ వార్డులో ఎన్నికల ప్రచారం కొనసాగించిన మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఎమ్మె ల్యే అభ్యర్థి లక్ష్మీసాయిప్రియ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సమక్షంలో వెంకటగిరి పట్టణం మూడో వార్డు కౌన్సిలర్ పొట్టేలు ప్రభావతి మరియు వారి అనుచరులు 100 కుటుంబాలు తెదేపా కండువా కప్పుకున్నారు.

మార్పు కోసం యువత ఎదురుచూపు

టీడీపీతోనే ముడిపడిన యువకుల భవిష్యత్తు : టీడీపీ యువనేత పులివర్తి వినీల్

విశాలాంధ్ర – చంద్రగిరి: రాష్ట్రంలో మార్పు రావాలంటే ఈ వైకాపా ప్రభుత్వం పోవాలని ఎంతో మంది రైతులు, మహిళలు, యువత తెలుగుదేశం పార్టీ కోసం ఎదురుచూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేసుకుందామని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి మండలం, రెడ్డివారిపల్లి, బుచ్చినాయుడుపల్లి పంచాయితీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ,జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీతో యువత భవిష్యత్తు ముడిపడి ఉందని, ఐటీ సెక్టార్‌తో పాటు వేల కంపెనీలు రాష్ట్రానికి తెచ్చి లక్షల ఉద్యోగాలు రూపకల్పన చేసి యువకుల జీవితాల్లో చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని గుర్తు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఉన్నత చదువులు చదివిన యువత జీవితాలను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా యువత జీవితాలను అంధకారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని, నియోజకవర్గంలో నా తండ్రి పులివర్తి నానిని ఎమ్మెల్యే చేసి రాష్ట్రంలో సంక్షేమం, సంపూర్ణ అభివృద్ధితో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుకున్నామని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

-బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల జనసేన కార్యాలయం వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మూడన్నర దశాబ్దాల పాటు శ్రీకాళహస్తి ప్రజలకు సేవలు అందించారన్నారు. అభివృద్ధిలో శ్రీకాళహస్తిని అగ్రగామిగా నిలపారన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతో తపన పడేవారన్నారు. ఇదే ఆయన చివరి కోరిక అన్నారు. అయితే దురదృష్టవశాత్తు తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చివరి కోరిక నెరవేరకుండానే తుదిశ్వాస విడిచారన్నారు. ఇది చాలా బాధాకరమన్నారు. అభివృద్ధి ప్రదాత అయిన తన తండ్రి చివరి కోరికను నెరవేర్చడానికి తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు సమక్షంలో పలువురు వైసీపీ పార్టీ నాయకులు కాషాయపార్టీలో చేరారు. సొసైటీలోని ఎంపీ అభ్యర్థి వెలగపల్లి నివాసంలో తిరుపతి పార్లమెంట్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు. నరేంద్రమోడీ పాలనలో గత 75 ఏళ్లలో లేని విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. బీజేపీ మైనారిటీలకు వ్యతిరేకం కాదని ఆదరించాలని కోరారు. కోట మండల పరిధిలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన లెదర్ ఇండస్ట్రీ పార్క్ ప్రారంభమయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ లెదర్ ఇండస్ట్రీ పార్కుతో సుమారు 15 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో దేశంలో ఉండడం వలన ప్రపంచంలో మన దేశ కీర్తి ప్రతిష్టలు పెరుగుతున్నాయన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి అయిన తనను, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చిల్లకూరు మండల పరిధిలోని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, మణి, పలువురు ప్రజా ప్రతినిధులు, గూడూరు రూరల్ మండలం చెన్నూరు గ్రామంలోని మధిర సునీల్ కుమార్ వారి వర్గం తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. అలాగే గూడూరు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు తూపిలి రమేష్, లక్ష్మీ దంపతులు, జీనత్, దిలీప్ కూడా బీజేపీ వారందరినీ బిజెపి కండువాలు వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, అరికట్ల బాలకృష్ణమనాయుడు, నర్రా సంజీవయ్య నాయుడు, బైరప్ప, మీరా సాహెబ్, మనోజ్ కుమార్, మహేంద్ర, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం రోడ్ షోను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదం

- నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరులో నిన్నటి రోజునతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం రోడ్ షోను విజయవంతం కావడానికి కృషి చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా టీడీపీ, జనసేన మరియు బీజేపీ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు విజ్ఞప్తి.. ప్రజాగళం విజయవంతం చేసిన స్ఫూర్తితో జరగబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి నగరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించవలసిందిగా కోరుచున్నాను. దివంగత నేత, నా తండ్రి గాలి ముద్దుకృ ష్ణమనాయుడు స్ఫూర్తితో.. చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో.. నారా లోకేష్ సహకారంతో ఈ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

ప్రజాగళం సభ విజయవంతానికి సహకరించండి

- వినుతకు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో ఈ నెల 30వ తేదీ శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగళం సభ విజయవంతానికి సహకరించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కూటమి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మొట్టమొదటగా గురువారం జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి వినుత కోటాను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని వినుత, ఆమె భర్త చంద్రబాబు, జనసైనికులు సన్మానించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కూటమి అభ్యర్థిగా ప్రకటించినందుకు వారు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రజాగళం సభ గురించి వినుత దంపతులకు తెలియచేశారు. చంద్రబాబునాయుడు సభకు కేవలం ఒకరోజు మాత్రమే వ్యవధి ఉన్నందున జనసమీకరణకు సహకరించాలని వినుతకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల నుంచి జనసైనికులను సభకు పిలిపించాలని ఆయన కోరారు. ఇందుకు వినుత దంపతులు అంగీకరించారు. అదేవిధంగా సభ ఎలా విజయవంతం చేయాలో వారితో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్. ఆ పార్టీ నేతలు విజయకుమార్, కాసరం రమేష్‌బీ వెంకటాచలం,వెంకటసుబ్బారెడ్డి,లక్కమనేనిమధుతదితరులుపాల్గొన్నారు.

టిడిపి గౌడ సంఘ అధ్యక్షునిగా వెంకటేష్

విశాలాంధ్ర -బాలాయపల్లి : వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పార్టీ గౌడ సంఘం అధ్యక్షునిగా తాళ్ల వెంకటేష్ గౌడ్ ను నియమిస్తున్నట్లు వెంకటగిరి మాజీ శాసన సభ్యులు గురువారం నియామక పత్రం అందచేశారు.ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న తాళ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన కురుగొండ్ల రామకృష్ణ కు ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, గౌడ్ నాయకులు ముద్దా మురళి గౌడ్ , జడపల్లి కోటేశ్వరరావు గౌడ్, నరమాల మణి గౌడ్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే దళితులకు సమన్యాయం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎస్సీల సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఏర్పేడు మండలం, 9 వ క్లస్టర్ నందు పరమాల పల్లిలో క్లస్టర్ పరిధిలోని జయహో ఎస్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ ఎస్సీల సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని వివరించారు. వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి 27 పథకాలను రద్దు చేయడాని ఎస్సీ సోదరులకు వివరించారు. అదేవిధంగా ఎస్సీలకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా ఈరోజు జరుగుతున్నటువంటి పరిణామాలు ఆలోచన చేసి రాబోవురోజుల్లో తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని మనకోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం సమర్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు, జడ్పిటిసి తిరుమలయ్య, స్థానిక యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్, ఎస్సీ నాయకులు కృష్ణవేణి, రమణ, రాజా, మల్లికార్జున్, హరి, వీరస్వామి వారితో పాటు పార్టీ నాయకులు నాగేశ్వరరావు, రాఘవేంద్ర, గుణ యాదవ్, మునియ్య, రాచేటి సుబ్రహ్మణ్యం, గోపాల్ రెడ్డి, సుబ్బు యాదవ్, సుబ్రహ్మణ్యం, చంద్రారెడ్డి, వెంకయ్య నాయుడు, సురేష్ నాయుడు పెద్ద ఎత్తున దళిత సోదరులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి టీడీపీ హయాంలోనే

మైనారిటీలంతా టీడీపీ వైపే

గూడూరు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీమ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి. అబ్దుల్ రహీం అధ్యక్షతన టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం, షేక్. జహాంగీర్ తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి కూటమితో ప్రజలలోకి వస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ గెలుస్తుందోనని, కూటమి అధికారంలోకొస్తే మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీతో కలసి పనిచేస్తుందని ప్రభుత్వం ఇలా అసత్యపు మాటలు చెపుతుందన్నారు.గతంలో ముస్లింలకు మేలు జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనేనన్నారు. మసీదులలో పనిచేసే ఇమామ్ లకు గౌరవ వేతనం అందించింది, షాది మంజిల్ లను ఏర్పాటు చేసింది, పేద ముస్లింల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం పెట్టి వారికి కానుక అందించిది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడేనని మైనారిటీలందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం ముస్లింలను ఉమ్మడి కూటమి నుండి దూరం చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తోందన్నారు. మా ముస్లిం సోదరులకు ఏ ప్రభుత్వం న్యాయం చేసిందో, ఏ ప్రభుత్వం అండగా ఉండి రక్షణ కల్పించిందో బాగా తెలుసన్నారు. మీ కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో ముస్లిం మైనార్టీలు లేరన్నారు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేదించి చనిపోయేట్లు చేసిన ప్రభుత్వం వైసీపీ అని తెలుగుదేశం హయాంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని, గతంలో హైదరాబాదు నగరంలో మతకల్లో లాగా జరిగేవని కానీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ మత కల్లోలాలను అణిచివేసి హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ శాంతిని నెలకొల్పింది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనన్నారు.రానున్న ఎన్నికలలో ఉమ్మడి కూటమి అభ్యర్థి వైపే మా ముస్లిం సోదరులు అందరూ ఉంటున్నామని, మాకు అండదండగా నిలిచిన తెలుగుదేశం పార్టీని ఈ రాష్ట్రంలో గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో ముస్లిం సోదరులను సొంత సోదరులుగా ఆదరించి మా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాజరుద్దిన్, పట్టణ మైనారిటీ అద్యక్షులు షేక్ అలీ హుస్సేన్, ఔరంగ్ బాష, జహంగీర్, అబ్దుల్ రూబ్, అల్తాఫ్, జిలాని బాష సిరాజ్, మోబినుద్దిన్, నయీమ్, హారూన్ రషీద్, ఫక్రుద్దీన్, సయ్యద్, సలాం, కరీముల్లా, మస్తాన్, ఆసిఫ్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

శవ రాజకీయాలు జగన్ కే చెల్లు

- మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : హత్య, శవ రాజకీయాలు చేయడం జగన్ మోహన్ రెడ్డికే చెల్లుతుందని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. జగన్ చేపట్టిన బస్సుయాత్ర సభలో ప్రసంగిస్తు చేసిన వ్యాక్యలపై గురువారం ఆయన స్పందిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిన్నటి సభలో జగన్ రెడ్డి సత్యాలు మాట్లాడాడని, వివేకారెడ్డి హత్య జరిగిన పుడు ఆ నెపాన్ని పూర్తిగా చంద్రబాబు పైన తోసేశారు... ఈ ఐదేళ్లలో ఏం చేసాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.... వివేకాను హత్య చేసాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పక్కన పెట్టుకొని ఆ దేవునికి తెలుసు.....మా చిన్నాయనకు తెలుసు... జిల్లా ప్రజలకు తెలుసు అంటూ ఇంతకంటే విడ్డూరంగా మాట్లాడేవారు ఉన్నారా... అని ఎద్దేవా చేశారు.శవ రాజకీయాలు చేసి ఎన్నికల్లో లబ్ది పొందుదామనే ఆలోచనతో ఉంటే ఈ రాష్ట్ర ప్రజలను ఆయన ఏమనుకుంటున్నాడో అర్థం కావడం లేదు..... ఆరోపణలున్న వ్యక్తి అరెస్టు కాకుండా ఎవరు అడ్డుకున్నారో ప్రజలందరికి తెలుసు అన్నారు. అలాంటిది భహిరంగ సమావేశంలో భగవంతునికి తెలుసు... మా చిన్నాన్న కు తెలుసు అంటుంటే.... ఇక వాస్తవా లకోసం వాళ్ళ చిన్నాన్న వద్దకే వెళ్ళి అడిగేసి రావాలా....ఇలాంటి దౌర్భాగ్య పరిపాలన మళ్లీ అవసరమా అని ప్రజలు ఆలోచించాలన్నారు. ఒకసారి జగన్ రెడ్డి గతంలో ఆడిన కోడి కత్తి డ్రామా, వాళ్ల చిన్నాన్న హత్య అంశాలను గుర్తించుకొని ఇలాంటి వారిని శాశ్వతంగా రాజకీయాలకు దూరం చేయాలన్నారు.అనంతరం అమర్నాథ్ రెడ్డి ని ప్రస్తుత కౌన్సిలర్మాజీ కౌన్సిలర్ లు ఇద్దరు మర్యాదపూర్వకంగా కలిసి గురువారం సన్మానించారు. పట్టణంలో నిన్న జరిగిన ప్రజాగళం కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన కౌన్సిలర్ బీ.ఆర్.సి. కుమార్ మరియు మాజీ కౌన్సిలర్, జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్ లు పట్టణ టిడిపి నాయకులతో కలిసి సన్మానించారు. తెలుగుదేశం పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని అమర్నాథ్ రెడ్డి నాయకత్వంలో ఈ ఎన్నికలలో భారీ మెజారిటీ వచ్చినందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఖాజా, మదన్,జగదీష్, శ్రీధర్, జగదీష్ నాయుడు, చిన్నీ, వీరప్ప, సుబ్బు, రామచంద్ర, సురేంద్ర తదితరులున్నారు.పలువురు పార్టీలో చేరిక....పలమనేరు పట్టణంలోని చెందిన 22, 23 వార్డులకు చెందిన పలువురు వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి అమర్నాథరెడ్డి వారికి కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గంగమ్మ గుడి డైరెక్టర్ వేణుగోపాల్, కృష్ణమూర్తి, గండన్న అలియాస్ రంగప్ప, రామన్న మరియు వారి అనుచరులు పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు.

ఘనంగా కె.ఈ.సి సీఈఓ సాగర్‌రాజ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సీఈఓ సాగర్ రాజ్ జన్మదిన వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమములో సాగర్ రాజ్ మాట్లాడుతూ బిసిఎన్ విద్యా సంస్థల లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తనపై చూపిస్తున్న ప్రేమ ఆప్యాయత ఎంతో విలువైనదని తెలిపారు . బిసిఎన్ విద్యాసంస్థల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విద్య సంస్థలలో చెదువుకొని ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోను, ప్రభుత్వరంగ సంస్థలలోను పనిచేయు చున్నారని, దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు, అనంతరం సాగర్ రాజ్ గారు తన జన్మదినాన్ని పునస్కరించుకొని కేక్ ను కట్ చేయడం జరిగింది . అనంతరం బిసిఎన్ విద్యా సంస్థలో పనిచేయుచున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు. జన్మదినోత్స వాన్ని పునస్కరించుకొని శెట్టిపల్లి లోని విక్టరీ బోర్డింగ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు భోజనం వితరణ చేయడం జరిగింది. గుడుపల్లె లోని గవర్నమెంట్ పబ్లిక్ లైబ్రరీ కి సుమారు 30 వేలరూపాయల విలువచేసే సామగ్రిని బహుకరించారు. ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ శ్బి.సి నాగరాజ్ , వైస్ చైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్ , కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డా .కోదండరామయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు కోర్టు భవనముల సముదాయంలో గురువారం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో పసుపులేటి భాస్కర్ రావు అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి వసంత్ కుమార్, ట్రేజరర్ గా వహీదా, లైబ్రరియన్ గా వెంకటకిష్టయ్య లు విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా మస్తానయ్య, జాయింట్ సెక్రటరీగా నాగూర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా ప్రతాప్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని ఎన్నికల అధికారి సర్దార్ తెలిపారు. బార్ అసోసియేషన్లోని సభ్యులంతా ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నూతన కార్యవర్గానికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. నూతన కార్య వర్గాన్ని అభినందించిన వారిలో న్యాయవాదులు వనం ప్రసాద్, తీగల చంద్రశేఖర్, నవకోటి, మధుకర్, వెంకటేశ్వర్లు, సుమన్, శ్రీనివాసులు, సునీల్, అరవ పార్వతయ్య ఉన్నారు.

దివ్యాంగులకు శ్రీసిటీ పరిశ్రమ సాయం

-రూ15 లక్షల విలువైన వీల్ చైర్లు,ట్రై సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర- శ్రీసిటీ:శ్రీసిటీలోని గృహెూప కరణాల తయారీ పరిశ్రమ హామిల్టన్ ప్రైవేట్ లిమిటెడ్, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) లో భాగంగా, శ్రీసిటీ పరిసర ప్రాంతాలలోని దివ్యాంగులకు భారీ సాయం అందించింది. రూ.15 లక్షల విలువైన వీల్ చైర్లు, ట్రై సైకిళ్ళు, వినికిడి యంత్రాలు, ఊత కర్రలు, ఇంకా దివ్యాంగులకు అవసరమైన పలు పరికరాలను పంపిణీ చేసింది. దీని ద్వారా 305 మందికి లబ్ది చేకూరింది. గురువారం కంపెనీ ఆవరణలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో హామిల్టన్ జనరల్ మేనేజర్ జయంత, ఇతర అధికారులు రాజేష్ గాంధీ, ప్రసన్న, డానెలి వాజ్, లారెన్స్, శ్రీసిటీ ప్రతినిధులు రమేష్ కుమార్, వై.రమేష్, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.శ్రీసిటీ ఫౌండేషన్ సహకారం, సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపిన పరిశ్రమ అధికారులు, భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో హామిల్టన్ సీఎస్సార్ చర్యలను అభినందించారు. దివ్యాంగులకు లబ్ధి చేకూర్చే ఈ కార్యక్రమం ప్రశంసనీయం అన్నారు. శ్రీసిటీ మరియు స్థానిక కంపెనీల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా సీఎస్సార్ కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీసిటీ ఫౌండేషన్ మరియు వసంతం ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహించిన సర్వే ద్వారా తొండూరు, శ్రీహరికోట కాలనీ, మల్లవారిపాలెం వెస్ట్, చిగురుపాలెం, సత్యవేడుతో సహా శ్రీసిటీ పరిసర గ్రామాలలోని లబ్ధిదారులను గుర్తించారు.

రాజకీయ లబ్ది కోసమే దాడుల నాటకాలు

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దాడుల నాటకాలు ఆడుతున్నారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు.మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని,బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం పంచాయితీలో పర్యటించారు.ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.పులివర్తి నాని ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.ెండు రోజుల క్రితం కుంట్రపాకంకు చెందిన వైసీపీ నేతను టీడీపీలో చేరాలంటూ దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.దీంతో ఇద్దరు టీడీపీ నేతలపై కేసు నమోదైనట్లు పేర్కొన్నారు.నిజంగా మేము దాడి చేసినట్లు సత్యప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు.2019 ఎన్నికల ముందు టిక్కెట్ ప్రకటించినప్పటి నుంచి ఒక్క దాడి చేసినట్లు నిరూపించగలవా అని ప్రశ్నించారు.ఎర్రచందనం, మట్టి, మఠం భూములు మాయం, ఇసుక మాఫియా,బడా కాంట్రాక్టర్లు దగ్గర వసూళ్లు ఆధారాలతో పాటు నా దగ్గర ఉన్నాయన్నారు. పచ్చని పల్లెలో కుల, మత, వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం చేతకాని తనమన్నారు.ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ వైషమ్యాలు సృష్టించి అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులు పెట్టిస్తున్న అపరిచితుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎవ్వరు నమ్మొద్దని సూచించారు.నిజంగా దాడి చేసి ఉంటే ఈ రోజు కుంట్రపాకంలో ఇంత మంది నాయకులు ఈ కార్యక్రమానికి ఎలా హాజరవుతారని అన్నారు.కుంట్రపాకాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..కుంట్రపాకం పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉంటుందని అన్నారు. టీడీపీ సానుభూతి పరుల రేషన్ కార్డులు, పించన్లు తొలగించారని, ఇంటి పట్టాల పంపిణీలో నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. పల్లెలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని దుయ్యబట్టారు. తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కుంట్రపాకం పంచాయితీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. మే 13 జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు.

నమాజుకట్టలో వైసీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 5వ వార్డు నవాజు కట్ట, పీఎస్ఆర్ పార్కువీధి తదితర ప్రాంతాలలో వైసీపీ నాయకులు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరిగ రేవంత్, మేరిగ హేమంత్ లు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ కి ఓటు వేసి అధిక మెజారితో మేరిగ మురళీధర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్ధూమ్ మొహిద్దీన్, వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, 5వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ జలీల్, మైనారిటీ నాయకులు హాషిం, జహీర్, షాను, బాబు, రఫీ, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఉపవిద్యాశాఖాధికారికి ఘన సన్మానం

విశాలాంధ్ర - తిరుపతి: ఉపవిద్యాశాఖ అధికారి ఎం. ఆనంద్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా అపుస్మా నాయకులు మర్యాదా పూర్వకంగా కలిసి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వీ.శేఖర్ ఆధ్వర్యంలో జ్ఞాపికను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డా౹౹ఎయన్.విశ్వనాథ రెడ్డి, అపుస్మా తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.రవీంద్రరెడ్డి, ఓబుల వెంకటరమణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానిచారు.

చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలి - మాజీ ఎంపీ నెలవల

విశాలాంధ్ర-నాయుడుపేట రూరల్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఈనెల 30వ తేదీన నాయుడుపేటలో నిర్వహిస్తున్న ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం కోరారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు నాయుడుపేట బస్టాండ్ సెంటర్లో ప్రజాగళం బహిరంగ సభ జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ.ఎం.సి చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీ రామ్ ప్రసాద్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణారెడ్డి,పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,టీడీపీ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి గారు, సీనియర్ పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,పార్టీ నాయకులు గంగాబత్తిన రామకృష్ణ,మాజీ ఏఎంసి డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చంద్రా రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేందర్ రెడ్డి, ఉగ్గుమూడి భాస్కర్ రెడ్డి, షేక్ కరీముల్లా,సుధాకర్ రెడ్డి ,గాలి రాజేష్ నాయుడు, ఐటీడీపి జడపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ , పరుశురాం, చెన్నారెడ్డి సుబ్బారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

వాలంటీర్ల రాజీనామా.!

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం చిత్తపార , బందపల్లి, 197 రామాపురం, కుప్పిగాని పల్లి, పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 40 మంది వాలంటీర్లు గురువారం ముక్కుమ్మడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా లేఖను ఎంపీడీవోకు రాజశేఖర్ రెడ్డికి సమర్పించారు . ఎన్నికల నిబంధనల ప్రకారం వీరందరూ స్వచ్ఛందంగా తమ విధులకు రాజీనామాచేసి తమ పార్టీ అభ్యర్థి ప్రచారాలలో పాల్గొని తమ పార్టీ అభ్యర్థి ని గెలిపించుకోవడానికి ఈ రాజీనామా ప్రోద్బలం. తమను ఎన్నికల విధులకు దూరముగా ఉండమని ఎలెక్షన్ కమీషన్ చెప్పడం మాకు ఎంతోబాధకారంగా ఉందని, వై.యస్సార్.సి.పి ప్రభుత్వం మాకు గౌరవ వేతనం క్రింద 5000 వేల రూపాయలు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకుంది. అలాంటి ప్రభుత్వం కోసం మేము స్వచందంగా రాజీనామా చేసి మా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవటాని మేము కృషి చేస్తాము అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం... ఏపీఎం కవిత

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని ఏపీఎం కవిత అన్నారు.గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమైక్య ఆధ్వర్యంలో ప్రతి వివో లీడర్ కి ఓటు హక్కు పైన అవగాహన కల్పించి గ్రామీణ స్థాయిలో వివరించాలని చెప్పారు. అదే విధంగా ప్రతి వివో లోను ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు.ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీసీలు కళావతి,దేవ పుత్ర, అకౌంటెంట్ నవనీత,గ్రామ సమైక్య ఈసీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

ప్రజా గళం విజయవంతం చేద్దాం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దశరథాచారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనకు బలవుతున్న ప్రజానీకం హితం కోసం, 5 కోట్ల ఆంధ్రుల హక్కుల కోసం ప్రజాగళం పేరుతో చంద్రన్న చేస్తున్న పోరాట సభలను విజయవంతం చేద్దాం రండి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరథాచారి పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేది శనివారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని బేరివారి మండపం వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు అశేష జనవాహిని తరలి వచ్చి సంఘీభావం తెలపాలని దశరథాచారి విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ధ్వంసమైన ఏపీ పునర్నిర్మాణానికి భరోసా ప్రజాగళం అని, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో విజయం సాధించి అధికారం చేపట్టిన 60 రోజుల్లో మెగా డీఎస్సీ ప్రకటిస్తానని యువతకు చంద్రబాబు హామీ ఇవ్వడం రాష్ట్ర పునర్నిర్మాణానికి శుభపరిణా మమని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు తెలిపారు. పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ,తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ఉమేష్, బీసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, కృష్ణమూర్తి, కొల్లంగుంట మణి, సుబ్రహ్మణ్యం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పై ప్రజలకు అవగాహన కల్పించండి :థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ని ఓటర్లకు అవగాహన కల్పించాలని జీడీ నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. గురువారం కార్వేటి నగరం లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పార్టీ అధ్యక్షులు చెంగలాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయలు చొప్పున, అదేవిధంగా తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది చదివిన ఏడాదికి 15000 రూపాయలు చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యకర్త నాయకులు కలిసికట్టుగా ఉంటూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు నాగేశ్వ రాజు, జిల్లా మాజీ డీవీడీప చైర్మన్ తిరుమల నాథ్, జీడి నెల్లూరు బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్,, టిడిపి నాయకులుపవన్ కుమార్, జయ చంద్ర, కేశవులు, జగన్నాథం,, చంగల్ రాయల్,, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తా

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద రావు తెలిపారు. గురువారం చిత్తూరు నగరంలోని కొంగారెడ్డిపల్లిలో ఉన్న చిత్తూరు పార్లమెంటు టిడిపి కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర అభివృద్ధి పై ముందు చూపు ఉన్న సమర్థవంతమైన నాయకుడైన చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అవసరం అన్నారు. రాష్ట్రం గంజాయి డ్రగ్స్ కు వ్యాపార కేంద్రంగా మారిపోయిందన్నారు. దీనివల్ల అనేక మంది యువత బతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు చెప్పారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే శక్తి సామర్థ్యాలు ఒక చంద్రబాబు నాయుడు కె ఉందన్నారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో చంద్రబాబు నాయుడు నన్ను ప్రోత్సహించి కుప్పం అసెంబ్లీ సెగ్మెంట్ ఉన్న చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థిగా స్వయంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రధానంగా దళిత ,చేనేత, పారిశ్రామిక కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని . ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు కొత్త కంపెనీలు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నారు. అభివృద్ధివంతమైన సమాజం కోసం పాటుపడతానని. ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి చొరవ చూడంతో పాటు ఎంపీ నిధుల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు . ఇప్పటికే ఈ పార్లమెంట్ నియోజకవర్గం పై సంపూర్ణ అవగాహన వచ్చిందన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడం జరుగుతున్నారు. నేడు రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని ఈ పరిస్థితుల్లో రాష్ట్రం అని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. కావున ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, టిడిపి నేతలు వసంత కుమార్ ,కోదండ యాదవ్, అరుణ జనసేన నేతలు దయారాం యశ్వంత్ పవన్ తదితర నేతలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నన్ను ఎంపీగా గెలిపించండి..సూళ్లూరుపేట అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లోని బిజెపి నాయకులు ఆదినారాయణ రెడ్డి ఇంటి వద్ద తిరుపతి బిజెపి పార్లమెంటే అభ్యర్థి వరప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నేను ఇక్కడ ఎంపీగా పని చేశానని తరువాత గూడు నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పని చేశానని ఎంపీగా పనిచేసినప్పుడు సూళ్లూరుపేటకి కోట్ల రూపాయలు నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, గూడూరు నియోజకవర్గానికి శాసనసభ్యులకు ఎన్నికైన తర్వాత గూడూరుని ఎంతో అభివృద్ధి చేశానని ఆయన కొనియాడారు. కానీ 2024 సంవత్సరంలో వైయస్సార్సీపి పార్టీ తనకు టికెట్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తనకు ప్రజలకు సేవ చేయాలనే ఎక్కువ ఆలోచన ఉందని అందుకోసం మోడీ చేస్తున్న అభివృద్ధికి నచ్చి మోడీ ప్రభుత్వం లో పనిచేయాలని సంకల్పంతో తాను బిజెపిలో చేరానని తప్పకుండా రాబోవు ఎన్నికల్లో తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా తాను బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్నానని అందరూ ఆదరించి తనను గెలిపించవలసిందిగా కోరుతున్నామన్నారు. పులికాట్ ముఖద్వారాలు తాను ఎంపీ అయితే తప్పకుండా పూడిక తీయిస్తానని తెలిపారు. మోడీ డైనమిక్ లీడర్ అని కొనియాడారు. తాను తమిళనాడులో ఐఏఎస్ ఆఫీసర్ గా పని చేశానని జయలలిత సీఎంగా ఉన్నప్పుడు ఆమె ప్రభుత్వం లో పనిచేసిన అనుభవం ఉందని ఆ అనుభవం ద్వారా ప్రజలకు ఏమి కావాలని తనకు తెలుసని తాను ఎంపీ గా గెలిస్తే తప్పకుండా సులూరుపేట ని ఎంత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పొన్న కాటయ్య, బిజెపి నాయకులు తన్నీరు శేషగిరిరావు వరప్రసాద్ శాలువా కప్పి ఘన సన్మానించారు. బిజెపి నాయకులు తన్నీరు సుజన్ రావు, శ్రీనివాసులు, విజయమ్మ, నారాయణరెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం కు చెందిన ఎస్.నడింపల్లి గ్రామంలో ఇంటింటికి వైఎస్సార్ పార్టీ కార్యక్రమం ను సర్పంచ్ వెంకట రమణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పుంగనూరు ఎమ్మెల్యే. అభ్యర్థి గా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,అలాగే ఎం.పి. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లను తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మంగళవారం సూరయ్య గారి పల్లి ,బుదేటివారి పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని బడుగుల కోసం ఎన్నో సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నా రని తెలియజేసారు.రాష్ట్రంలో జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మరొక్కసారి చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్.ఎం.పి.పి.ప్రభాకర్ ,సీనియర్ నేతలు సాంబయ్య,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

విజయోత్సవాలను తలపించిన ఎన్నికల ప్రచారం

ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసిన భూమన కరుణాకర రెడ్డి

భూమన వెంటే నగర మేయర్ శిరీష...

విశాలాంధ్ర-తిరుపతి : టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి గురువారం సాయంత్రం స్థానిక 36,37 డివిజన్ల పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం విజయోత్సవాలను తలపించింది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని.. పార్టీ జెండాలను భుజాన కెత్తుకుని, కర పత్రాలను అందజేస్తూ ప్రచారానికి ఊపునిచ్చారు. ఎన్నికల చైతన్య రథాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలోనే భూమన కరుణాకర రెడ్డి ఇంటింటికి వెళ్తూ కర పత్రాలను అందజేస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి గా జగనన్నను మళ్లీ గెలిపించు కోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్, పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తికి విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, వైఎస్సార్ సీపీ నాయకులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కట్టా గోపీ యాదవ్, దుద్దేల బాబు, బస్వా గీతా బాల సుబ్రమణ్యం, రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి మునిరామి రెడ్డి, శ్యామల, కుంట్రపాకం నరసింహా, శైలజ, దూది కుమారి, మేలం మోహన్ కృష్ణ యాదవ్, ఎమ్ వెంకట రెడ్డి, శ్రీదేవి, ఖాదర్ భాషా, గౌస్ భాషా,ఫరీద్, మల్లిశెట్టి రవి, బాచి రాయల్, జేకే రాయల్, లోకేష్ రాయల్, పద్మజ, విజయ కుమారి, ఉషా, రాధా, అరుణ, ప్రమీల,నైనారు శేఖర్, శ్రీనివాసులు రెడ్డి,ఎన్ వీ సురేష్ రాయల్, నైనారు మధు బాల, కొండ మునిరెడ్డి, కేజే సత్య, సాకం ప్రభాకర్, ప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు కల్లూరు చెంగయ్య, దొడ్డారెడ్డి ముని శేఖర్ రెడ్డి, పునీత, ఎస్సీ సెల్ కుమార్, దేవదానం, బొగ్గుల వెంకటేష్, మధు సూధన్ నాయుడు, లీగల్ సెల్ నాయకులు ఐ చంద్రశేఖర్, అజయ్ కుమార్, తాళ్లూరు ప్రసాద్, బత్తల గీతా యాదవ్, రాజేశ్వరి, బండ్ల చంద్ర శేఖర్ రాయల్, గల్లా కవితా,బస్వా దొరై, బాలాజీ,పులబయ్ గారి భూపతి, బచ్చు ప్రకాష్, ముని శేఖర్ రాయల్, వెంకటేశ్వర్ రాయల్, చంద్రా రెడ్డి, లవ్లీ వెంకటేష్, మాధవ నాయుడు, బెల్లం రమేష్,శివశంకర్ రెడ్డి, అరుణ, కంకణాల రమేష్ నాయుడు, ట్రెక్కింగ్ బాలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 9న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 2న ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

నోడల్ అధికారుల విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలి :కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు వారి విధులను ఎన్నికల కమిషన్ సూచించిన నిర్దేశిత గడువు లోపు వారి కార్యా చరణ ప్రణాళికలు తయారుచేసుకొని తదనుగుణంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ నోడల్ అధికారులతో వారి కార్యాచరణపై, చేపట్టిన ఎన్నికల విధులపై సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల 2024 నేపథ్యంలో ప్రతి నోడల్ అధికారి వారికి సంబంధించిన విధులకు సంబంధించిన అంశాలపై టైం లైన్ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నిర్దేశిత గడువులోపు విధులు అప్రమత్తంగా నిర్వర్తిం చాలని తెలిపారు. సిఈఓ కార్యాలయానికి పంపాల్సిన రోజువారి, వారాంతపు నివేదికల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్ నోడల్ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి ఇంతవరకు ఇచ్చిన వాటిపై నివేదిక, మెటీరియల్, ట్రాన్స్‌పోర్ట్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్, లా అండ్ ఆర్డర్, ఈవిఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్, బ్యాలెట్ పేపర్స్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలెక్టోరల్ రోల్స్, ఓటరు హెల్ప్ లైన్, అబ్జర్వర్స్, మీడియా, సక్షం నోడల్ అధికారి తదితర విభాగాలలో నోడల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించబడిన అధికారులందరూ ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతగా అప్రమత్తంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల హ్యాండ్ బుక్ మేరకు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. త్వరలో జిల్లాకు ఎన్నికల పరిశీ లకులు రావడం జరుగుతుందని వారు సదరు రోజు వారీ నివేదిక లను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎలక్టరల్ రోల్ సరఫరా, బ్యాలెట్ ప్రింటింగ్, వెహికల్స్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, స్ట్రాంగ్ రూంల సన్నద్ధతగా పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు ఏర్పాట్లు ఉండాలని, అబ్జర్వర్స్ ప్రోటోకాల్ అధికారి వారి విధులను నిర్వహించాల్సి ఉంటుంది అని అన్నారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నామని, పోలింగ్ కేంద్ర స్థాయి వరకు మరిన్ని ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు రూపకల్పన చేసి చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎప్పటికప్పుడు అమలు, వాటి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులను అందరూ నోడల్ అధికారులు అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ ఎన్నికల నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రిపై విమర్శలతో కుమార్తెలు రాజీనామా

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తన తండ్రి అన్నా రామచంద్రయ్య బీసీలకు అన్యాయం జరిగిందని ఆవేదనతో వైఎస్ఆర్సీపి సభ్యత్వానికి రాజీనామా చేశారని ఎవరిని వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని అన్నా రామచంద్రయ్య కుమార్తెలు 48,49 డివిజన్ కార్పొరేటర్లు అన్నా సంధ్య, అన్నా అనిత లు తెలిపారు. ఈ మేరకు కలత చెంది తాము కూడా వైఎస్ఆర్సీపి పార్టీ సభ్యత్వన్నకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు తెలియజేశారు. వైసిపికి చెందిన వారు మా నాన్నను మీతో పాటు మీ కూతుళ్ళను రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారని తెలిపారు.ఆ మాటలతోనే మేము రాజీనామా చేస్తున్నాము అని అయితే మాకుటుంబం మేయర్ పదవిని ఆశించామని నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. మేము ఆశించి అడిగినామా? లేక మా ఇంటికి వచ్చి మీకు రెండున్నర సంవత్సరం మేయర్ పదవిని ఇస్తామని చెప్పిన వ్యక్తి సమాధానం చెప్పాలన్నారు. మా డివిజన్లలో మేము అభివృద్ధి చేసుకోవాలన్నా వారి అనుమతులు అవసరం, మా డివిజన్లో అభివృద్ధికి కరుణాకర్ రెడ్డి వాళ్ల తనయుడు సహకరించలేదు, తమ సొంత నిధులతో అభివృద్ధి చేద్దామనుకున్న వాళ్ళ అనుమతి అవసరమని తెలిపారు. ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన తాము ఒకరి అదుపు ఆజ్ఞలో పని చేయాల్సి రావడం శోచనీయమన్నారు. అయినా తాము ఇన్నేళ్లు భరించి ఉన్నామని ఆఖరికి మా తండ్రి పైన ఆ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలు బాధ కలిగించాయన్నారు. అందుకే వైఎస్ఆర్సీపి పార్టీకి తమ సభ్యత్వాన్ని రాజీనామా చేస్తున్నామని వెల్లడించారు.జీవకోన ప్రాంత ప్రజలు మాకుటుంబంపై నమ్మకంతో నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎన్నుకున్నారని ప్రజాసేవకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలభారత యాదవ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల నగర్‌లో సమస్యలు తిష్ట

- చీకటి పడితే గంజాయి బ్యాచులు హల్చల్
- క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలు అధ్యయనం చేశాం
- ప్రతి సమస్యకు పులివర్తి నాని పరిష్కారం చూపుతారు
- టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, తిరుమల నగర్ పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఆమె తిరుమల నగర్ పంచాయితీ మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు సమస్యలను ఏకరువు పెట్టారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ తుడా క్వార్టర్స్ లో అసలు చెత్తకుండీలు లేవన్నారు. గతంలో నిర్మించిన కాలువలు శుభ్రం చేయక పోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. చీకటి పడితే గంజాయి బ్యాచులు హడావుడి ఎక్కువైందని వాపోయారు. మహిళలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో గంజాయి, మద్యం సేవిస్తూ దారిలో వెళ్లే వ్యక్తులపైన దాడి చేస్తున్నారన్నారు. తుడా ఆధ్వర్యంలో వేసిన వెంచర్ యంఐజి, హెచ్ఐజి కాలనీలకు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పంచాయితీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, సమావేశానికి రాకుంటే రూ. 500 జరిమానా వేస్తామని సంఘమిత్రల సమావేశానికి అందరిని తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గుడి, బడి, హాస్పిటల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఏమైందని ప్రశ్నించారు. కాలనీలో సమయానికి చెత్తబండ్లు రాకపోతే చెత్త ఎక్కడ వేయాలని మండిపడ్డారు. పీజీ హాస్టల్ దగ్గర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఆకతాయిల వికృత చేష్టలు, అసాంఘిక కార్యకలాపాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా ఉందన్నారు. మహిళా సర్పంచ్ ఉండి కూడా మహిళల సమస్యలు పై స్పందించకపోవడం బాధకరమన్నారు. స్థానికులకు తెలియకుండా గ్రామ సభలు నిర్వహిస్తే ఏం లాభమని ప్రశ్నించారు. ప్రభుత్వ ధనంతో యోగా సెంటర్ నిర్మించారు. ఒక్క యోగా టీచర్ లేకుండా యోగా సెంటర్ ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుడా నిధులతో 30 సంవత్సరాల క్రితం లేఔట్‌లు వేశారు. మన దౌర్భాగ్యం ఏమంటే ఎమ్మెల్యే ఆయన కుమారుడు తుడా చైర్మన్ గా ఉన్నా అభివృద్ధి చేశారా? అని ప్రశ్నించారు. వీళ్లా మనల్ని పాలించే నాయకులు అంటూ ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయిలో పర్యటించిన నా భర్త పులివర్తి నాని ప్రతి సమస్యను గుర్తించారన్నారు. అన్ని సమస్యలకు ఆయన పరిష్కారం చూపుతారని స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో పులివర్తి నానికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.